కార్పొరేషన్ ప్రకటనపై మున్నూరుకాపుల హర్షం

పంజాగుట్ట, మార్చి 13(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు సామాజిక వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంపై తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, మున్నూరు కాపు డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవి పటేల్, మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ పటేల్, సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, తదితరులు మాట్లాడారు. ఈనెల 12న జరిగిన రాష్ట్ర క్యాబినె ట్ సమావేశం అనంతరం మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినట్లు వారు చెప్పారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎన్నికల ముందు మున్నూరు కాపు కార్పొరేషన్‌పై అసెంబ్లీలో మాట్లాడిన దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే లక్షలాది మందితో నగరంలో ప్రభుత్వానికి భారీ అభినందన సభ ఏర్పాటు చేస్తామన్నారు. సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్‌కుమార్, నాయకులు ముత్యాల రాజశేఖర్, ఆకుల బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, బండారు లలిత సుకన్య, శ్రవణ్, శివ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దేవయ్య పటేల్


మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ..

తెలంగాణలో వ్యవసాయ రంగం మీద ఆధారపడి బతుకుతున్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంపై తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ హర్షం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం తాము ప్రభుత్వం వెన్నంటి ఉంటామని మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభ ఉపాధ్యక్షులు ఎం.రమేష్ కుమార్, మాణిక్‌ప్రభు, కోశాధికారి ఎల్.హనుమంతరావు మాట్లాడారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100రోజుల్లో తమ వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటును ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మహాసభ నాయకులు సురేష్ బాబు, శ్రీనివాస్, దత్తు మూర్తి, కె.ఎస్.అనంద్ రావు, రవి కాంత్‌రావు, సత్యనారాయణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.


ప్రొ.కాత్యాయని విద్మహేమను సన్మానిస్తున్న వీసీ ప్రొ.కె. సీతారామారావు, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి

మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలి

హైదరాబాద్ సిటీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): మహిళలకు విద్య, రాజకీయాల్లో జనాభా దామాషా పద్ధతిలో సరైన వాటా దక్కలేదని ప్రొ.కాత్యాయని విద్మహేమ అన్నారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మహిళా అభివృద్ధి, విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో తెలంగాణ ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక కార్యదర్శి, కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విశ్రాంత అధ్యాపకురాలు, ప్రొ.కె.కాత్యాయని విద్మహే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా 'మహిళా శక్తి, మహిళల హక్కులు' అనే అంశంపై ప్రసంగించారు. అనేక సంవత్సరాలుగా మహిళల హక్కులకోసం ఉద్యమం చేసిన గొప్ప చరిత్ర ఉన్నప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా భ్రూణ హత్యలు, బాలికలను హరించడం, లైంగిక బానిసలుగా వాడుతుండటం దుర్మార్గమైన చర్యగా ఆమె అభివర్ణించారు. మహిళల మాన హక్కులు, మహిళా సాధికారత, లింగ సమానత్వం-హక్కులను పరిరక్షించడం, రాజకీయ ప్రాతినిధ్యం నుంచి అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కె.సీతారామారావు మాట్లాడుతూ ప్రపంచంలో స్త్రీని మించిన మహాశక్తి ఏదీ లేదని, స్త్రీ లేకపోతే ఈసృష్టి లేదన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి, విశ్వవిద్యాలయ మహిళా అభివృద్ధి, విస్తరణ కేంద్రం ఇన్‌చార్జి డా.జి.మేరీ సునంద, పలు విభాగాల డైరెక్టర్లు, డీన్స్, అన్ని విభాగాల అధిపతులు, మహిళా ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మధురానగర్ సంక్షేమ సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో..


మధురానగర్ సంక్షేమ సమితి మహిళా విభాగం ప్రతినిధులతో ఎమ్మెల్యే గోపీనాథ్

వెంగళరావునగర్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మధురానగర్ సంక్షేమ సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలకు మూడు రోజుల పాటు ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి మంగళవారం రాత్రి స్థానిక శ్రీ సాగి రామకృష్ణం రాజు కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బహుమతులు అందజేసి, పలువురు మహిళలను సన్మానించారు. కార్పొరేటర్ దేదీప్య, సినీనటి గాయత్రి భార్గవి, సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడె సాంబశివరావు, కల్యాణ్ చక్రవర్తి, ఉపాధ్యక్షుడు సత్యనారాయ రాజు, కోశాధికారి ఉప్పలయ్య, మహిళా విభాగం కన్వీనర్ కె.సుగుణ, ఎం.నిర్మల, సుగుణమ్మ, పద్మావతి, చంద్రావతి, సుధా లలిత, హరిత, విజయవాణి, సుష్మ, తదితరులు పాల్గొన్నారు.

జయంత్యుత్సవాల చైర్మన్‌గా మహిళలకు అవకాశమివ్వాలి


మాలల ఐక్యవేదిక సమావేశంలో ప్రతినిధులు

ఖైరతాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): డాక్టర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం జయంత్యుత్సవాల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఈసారి మాల మహిళలకు అవకాశమివ్వాలని జాతీయ మాలల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని కోరింది. బుధవారం బింతలబస్తీలోని జాతీయ మాలల ఐక్యవేదిక కార్యాలయంలో మహిళా విభాగం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా విభాగం అధ్యక్షురాలు అంజలీకుమారి మాట్లాడుతూ ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి ఎప్పుడూ మహిళలకు అవకాశం ఇవ్వలేదని, ఈ విషయమై ముఖ్యమంత్రి, ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదన సమర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మహిళల కోసం పోరాడి దేశ తొలి న్యాయ శాఖ మంత్రి పదవికి డాక్టర్ అంబేడ్కర్ రాజీనామా చేసిన విషయాన్ని గుర్తుచేశారు. శోభారాణి, మంగ, లత, పుష్ప, సుమలత, ప్రసన్న, లక్ష్మి, కవిత పాల్గొన్నారు.

కుటుంబ పోషణలో మహిళల కృషి ప్రశంసనీయం


సరస్వతికి అవార్డు అందజేస్తున్న డాక్టర్ కుసుమ విజయ, శ్రీనివాస్‌రెడ్డి


ఎర్రగడ్డ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పేద, మధ్య తరగతి కుటుంబాల్లో మహిళలు కుటుంబ పోషణతో పాటు ఆర్థిక భారాన్ని మోస్తూ కష్టపడుతున్న తీరు ప్రశంసనీయమని శ్రీమాతా సేవా సమితి అధ్యక్షురాలు డాక్టర్ కుసుమవిజయ అన్నారు. పూలు, న్యూస్ పేపర్లు అమ్ముతూ ఇతర చిన్న చిన్న పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న మహిళలను శ్రీమతా సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం సన్మానించి అవార్డులు అందజేశారు. రాజీవ్‌నగర్ వద్ద పూలు అమ్మే సరస్వతికి, న్యూస్ పేపర్ అమ్మే ఉషాకు మాతా పురస్కార్ అవార్డులు అందజేసినట్లు ప్రముఖ సంఘ సేవకుడు కళ్లెం శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో శ్రీమాత సేవా సమితి సభ్యులు రాధిక, శంకర్ పాల్గొన్నారు.

అమలాపురం నుంచి హైదరాబాద్‌కు గంజాయి

- ఇద్దరి అరెస్టు.. రెండు కేజీలు స్వాధీనం

నిజాంపేట్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): అమలాపురం నుంచి హైదరాబాద్‌కు గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకొని బాచుపల్లి పోలీసులకు అప్పగించారు. వారి నుంచి రెండు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా అంబాజీపేట గ్రామానికి చెందిన అప్పన్‌కుమార్(28) కేవీఆర్ ట్రావెల్స్ బస్సులో క్లీనర్‌గా పని చేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్(37) బాచుపల్లి సాయినగర్‌లో నివాసం ఉంటున్నాడు. కేవీఆర్ ట్రావెల్స్ బస్సులో రెండు కేజీల గంజాయిని హైదరాబాద్‌కు అప్పన్‌కుమార్ తీసుకొచ్చి, శ్రీనివాస్‌కు అందజేస్తుంటాడు. ఇలా తెచ్చిన గంజాయిని హైదరాబాద్‌లో విక్రయిస్తున్నారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు శ్రీనివాస్ ఇంటిపై దాడి చేసి రెండు కేజీల గంజాయిని పట్టుకున్నారు. శ్రీనివాస్, అప్పన్‌కుమార్‌ను బాచుపల్లి పోలీసులకు అప్పగించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

మతిస్థిమితంలేని వృద్ధుడి అదృశ్యం


కిష్టప్ప

అఫ్జల్‌గంజ్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): మానసికస్థితి సరిగ్గా లేని ఓ వృద్ధుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి అదృశ్యమైన సంఘటన బుధవారం కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జియగూడ కురుమ బస్తీకి చెందిన జి.కిష్టప్ప(61), రాజేశ్వరి భార్యాభర్తలు. కిష్టప్ప మానసికస్థితి సరిగ్గా లేకపోవడంతో ఇంటి వద్ద ఉంటున్నాడు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన భార్య బంధువులు, తెలిసిన వారి ఇళ్లల్లో విచారించగా ఆచూకీ లభించలేదు. భార్య రాజేశ్వరి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముదిరాజ్ సంఘాల హర్షం


అభివాదం చేస్తున్న తెలంగాణ ముదిరాజ్ సంఘాల నాయకులు

పంజాగుట్ట, మార్చి 13(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుపై రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తీర్మానించడంపై తెలంగాణ ముదిరాజ్ సంఘం కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రివర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని, మెదక్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సుమారు ఐదు లక్షల జనాభా ఉందని, తమ సామాజిక వర్గానికి చెందిన నీలం మధు ముదిరాజ్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. గత ప్రభుత్వం తమను విస్మరించిందని ఆరోపించారు. ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ అల్లుడు జగన్ ముదిరాజ్, మహాసభ ప్రధాన కార్యదర్శి ఎం.సంతోష్ ముదిరాజ్, నాయకులు శ్రీనివాస్, సతీష్, రంజిత్, కరుణాకర్, బి.రాజు ముదిరాజ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

బీసీలకు కార్పొరేషన్లు.. సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి, మధుకర్‌యాదవ్ తదితరులు

ఖైరతాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వృత్తి కులాల ప్రాతిపదికన బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఖైరతాబాద్‌లో బీసీలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఖైరతాబాద్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ మధుకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ గణపతి ప్రాంగణం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి మధుకర్ యాదవ్, కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, బంటి, కిరణ్, కరాటే రమేష్, సత్యనారాయణ, శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దయాకర్

యుసుఫ్‌గూడ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఒకసారి ఉపయోగించి పారేసే ప్లాస్టిక్‌వల్ల ఎన్నో వ్యర్థాలు పేరుకుపోవడంతో పాటు పర్యావరణం కలుషితమవుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారించాలని తెలంగాణ, ఆంధ్రా ప్లాస్టిక్ మాన్‌ఫ్యాక్చరర్స్ అసోషియేషన్ అధ్యక్షులు అనంతుల దయాకర్ అన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ నిమ్స్‌మెలో ఏర్పాటు చేసిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ పద్ధతులపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీసీబీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం.ప్రవీణ్ కుమార్ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధి విధానాలపై వివరించారు. నిమ్స్‌మే ఏఎఫ్ఎంలు జె.కోటేశ్వరరావు, ముత్యాల శరత్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ రీసస్టైనబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ బి.సూర్యప్రకాశం, హైదరాబాద్ వేస్ట్ రీసైక్లింగ్ ప్లాంట్ ప్రతినిధి ఎల్.వెంకటరెడ్డి, నిమ్స్‌మే ఎఫ్ఎం దిబ్యేందుచౌదరి, తెలంగాణ, ఆంధ్రా కాంపోసైట్స్ మాన్‌ఫ్యాక్చరర్స్ అసోషియేషన్ సౌత్ జోన్ ఉపాధ్యక్షులు వి.అనిల్‌రెడ్డి, నిమ్స్‌మే ఎఫ్ఎం కె.ఎస్‌పీ గౌడ్ తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయం దేవాదాయ శాఖ ఆధీనంలోకి..


బంగారు మైసమ్మ ఆలయ ప్రాంగణాన్ని స్వాధీనం చేసుకుని బోర్డు ఏర్పాటు చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ

యుసుఫ్‌గూడ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్‌లోని బంగారు మైసమ్మ దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు బుధవారం తమ ఆధీనంలోకి తీసుకుని బోర్డు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్న బంగారు మైసమ్మ ఆలయానికి 1600 చదరపు గజాల స్థలం ఉంది. ఈ స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయటాన్ని స్థానికులు దేవాదాయ ధర్మాదాయ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. దేవాలయం ప్రాంగణాన్ని కాపాడాలని, అక్రమ నిర్మాణాలను అడ్డుకుని ఆలయాన్ని అభివృ ద్ధి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ సికింద్రాబాద్ అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి, ఇన్‌స్పెక్టర్ కర్కా మోహన్‌రెడ్డి బుధవారం ఆలయ ప్రాంగణంలో ఉన్న అక్రమ కట్టడాలను, సైన్ బోర్డులను అడ్డుకుని దేవాలయం ప్రాంగణాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వాధీనంలోకి తీసుకుని బోర్డు ఏర్పాటు చేశారు. ఆలయం అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నందుకు స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ భూములను కాపాడండి: కార్పొరేటర్

బంజారాహిల్స్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ చుట్టూ ఉన్న ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటికి ఫెన్సింగ్ చేసి కాపాడాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రాక్‌గార్డెన్ చుట్టూ ఎంతో విలువైన స్థలం ఆక్రమణలకు గురవుతుందని సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీన్‌దయాల్‌నగర్‌లో అనేక చోట్ల ఖాళీ స్థలాలు ఉన్నాయని వాటిలో పేదలకు ఉపయోగకరంగా ఉండే అభివృద్ధి పనులు నిర్వహిస్తే బాగుంటుందన్నారు. స్థానికంగా కొందరు ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి వెంటనే ఫెన్సింగ్ వేసి రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణలో సహకారం తప్పనిసరి



సీఐ పూర్వా రెడ్డితోపాటు ఇతర పోలీసులను సన్మానిస్తున్న శాంతి సంఘం అధ్యక్షుడు మల్లేష్ తదితరులు

ఎర్రగడ్డ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతలను పరిరక్షించడంలో స్థానిక సంక్షేమ సంఘాల నాయకుల సహకారం తప్పనిసరిగా ఉండాలని సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పూర్వారెడ్డి అన్నారు. బుధవారం ఎర్రగడ్డ శాంతి సంఘం అధ్యక్షుడు గంటా మల్లేష్ ఆధ్వర్యంలో పలువురు సభ్యులు శాంతి భద్రతలను పరిరక్షిస్తున్నందుకు సీఐ పూర్వా రెడ్డితో పాటు ఎస్ఐలు కృష్ణ గౌడ్, సుశీల, హరీష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో శాంతి సంఘం ఉపాధ్యక్షులు మొహమ్మద్ సర్దార్, సభ్యు లు నర్సింగ్ రావు, పంగా రవీందర్, బి.కతలయ్య, గంటా శ్రీనివాస్, ధనరాజ్ పాల్గొన్నారు.


ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనాథ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ రెడ్డి, దుర్గా ప్రసాద్, సత్యనారాయణ యాదవ్, భాస్కర్ గుప్తా పాల్గొన్నారు.
- అమీర్‌పేట, మార్చి 13(ఆంధ్రజ్యోతి)


బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి జన్మదిన వేడుకల్లో జూబ్లీహిల్స్ బీజేపీ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, కొండా నాగరాజు, కొండా శ్రీనివాస్, నగ్నూరు సందీప్ తదితరులు
- యుసుఫ్‌గూడ, మార్చి 13(ఆంధ్రజ్యోతి)

డాక్టర్ సత్యాస్ లంగ్, అలెర్జీ సెంటర్ ప్రారంభం


క్లినిక్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లో ఊపిరితిత్తులు, అలెర్జీ, నిద్ర సమస్యలకు గాను కొత్త ఆస్పత్రి ప్రారంభమైంది. డాక్టర్ సుంకరి సత్యప్రకాష్ ఆధ్వర్యంలో నడిచే ఈ ఆస్పత్రిని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అతిథులుగా హాజరై ప్రారంభించారు. పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందేలా చొరవ చూపాలని వారు వైద్యులను కోరారు. స్థానిక నేతలు కిషోర్ కుమార్, మహేందర్ బాబు, మహేష్‌యాదవ్, ప్రవీణ్ కుమార్, రాజు, లవేష్ తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ వర్సిటీ వీసీని కలిసిన టీ శాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి


టీ శాట్ సీఈఓ బి.వేణుగోపాల్ రెడ్డిని సన్మానిస్తున్న డా.బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొ.కె.సీతారామారావు, అధికారులు

హైదరాబాద్ సిటీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కె.సీతారామారావును టీశాట్ సీఈఓ బి.వేణుగోపాల్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీశాట్ సీఈఓను విశ్వవిద్యాలయ అధికారులు సన్మానించారు. ఈసందర్భంగా విద్యా వ్యాప్తి, తెలంగాణ నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఉపయోగపడేలా కార్యక్రమాలను రూపొందించి టీశాట్ ద్వారా ప్రసారం చేయాలని చర్చలు జరిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.ఏ.వీ.ఎన్.రెడ్డి, టీశాట్ జనరల్ మేనేజర్ పి.లింగా రెడ్డి పాల్గొన్నారు.

మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా భద్రయ్య


సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులు

సనత్‌నగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ప్రెసిడెంట్‌గా గంజి భద్రయ్య ఎన్నికయ్యారు. మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈఎన్నికల్లో జనరల్ సెక్రెటరీగా రావుల లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భీమా నారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా సీతా శ్రీహరి, బిట్లశేషు, జాయింట్ సెక్రటరీలుగా ఎం.వేణుగోపాల్, బి.కృష్ణమూర్తి ఎం.అప్పారావు, కోశాధికారిగా గంజి రాజేష్, ఆర్గనైజర్ సెక్రెటరీలుగా ఇ.చంద్రమౌళి, బి.రమేష్, బాడీ మెంబర్లుగా జి.సురేష్ జగన్మోహన్ పి.సత్యనారాయణ సీహెచ్ రాజారాం డి.కుమారస్వామి సంతోష్ శ్రీనివాస్ ఎం.సందీప్ అడ్వైజర్లుగా కేదారి కనకరాజు ఆర్.నర్సయ్య ఎ.చంద్రకుమార్ ఎన్నికయ్యారు. సంఘ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు భద్రయ్య సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి


మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెంకటేశ్వరనగర్‌కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తెలిపారు. ఓల్డ్ వెంకటేశ్వరనగర్‌కాలనీలో రూ.7.9లక్షలతో మంచినీటి పైప్‌లైన్ పనులను ఆమె బుధవారం ప్రారంభించారు. అనంతరం స్థానికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జలమండలి అధికారులతో చర్చించారు.

మాదిగ, మాదిగ ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటుపై కృతజ్ఞతలు

పంజాగుట్ట, మార్చి 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మాదిగ జేఏసీ కృతజ్ఞతలు తెలిపింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికి రెండు రిజర్వ్ సీట్లు, ఒక జనరల్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కేటాయించాలని జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి, తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతంలు సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్ఠానానికి బుధవారం విజ్ఞప్తి చేశారు. మాదిగ లకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. మాదిగలు అంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామన్నారు.

16న జాబ్ మేళా

పంజాగుట్ట, మార్చి 13(ఆంధ్రజ్యోతి): చింతలబస్తీలోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 16న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ రాజేందర్ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజేంద్ర కుమార్ తెలిపారు. జంటనగరాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈజాబ్ మేళాలో రాక్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టీమ్ లీజ్, అపోలో ఫార్మసీ, వెల్త్ షాపి, తదితర సంస్థల్లో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తీసుకొని ఈ నెల 16న ఉదయం కళాశాలలో రిపోర్ట్ చేయాలన్నారు. ఆయా సంస్థల్లో మొత్తం 325 ఖాళీలు ఉన్నాయన్నారు. వివరాలకు 9849994111ను సంప్రదించాలని సూచించారు.

14, 15తేదీల్లో జాతీయ సదస్సు

పంజాగుట్ట, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 14,15తేదీల్లో భారతదేశంలో ఉన్నత విద్యాసుస్థిర అభివృద్ధి లక్ష్యాలు నూతన విద్యా విధానంలో సవాళ్లు-అవకాశాలు అనే అంశంపై రెండు రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజేంద్రకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులతో పాటు రాష్ట్రంలోని పలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల ఆచార్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో 100కి పైగా పరిశోధనా పత్రాలు అందజేస్తారని వివరించారు.

తెలంగాణపై జీ9 గెలుపు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): శామ్యూల్ వసంత్ కుమార్ స్మారక బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ యూత్-ఎ జట్టుపై జీ9 టీమ్ విజయం సాధించింది. సికింద్రాబాద్ వైఎంసీఏలో బాస్కెట్‌బాల్ స్టేడియంలో బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో జీ9 జట్టు 81-64తో తెలంగాణ యూత్-ఎపై గెలిచింది. ఇతర మ్యాచ్‌ల్లో హెచ్ఏఎల్ 47-44తో తెలంగాణ యూత్-బిపై, జీ9 58-37తో సెయింట్స్ జట్లపై గెలిచాయి.

నాణ్యతకు తిలోదకాలు

● నాసిరకం కట్టడంతో కుంగుతున్న మ్యాన్‌హోల్స్ ● పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

మచ్చబొల్లారం, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదు. పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ కుంగడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. మచ్చబొల్లారం డివిజన్ గోపాల్‌నగర్ బస్టాప్ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేయాలని స్థానికుడు జీహెచ్‌ఎంసీ యాప్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన యంత్రాంగం సంఘటనా స్థలాన్ని పరిశీలించి పనులు చేయలేమని వెళ్లిపోయారు. సమస్యను ఎవరు పరిష్కరిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. 2నెలల క్రితం బొల్లారం రైల్వేస్టేషన్ సమీపంలోని నాగయోగకాలనీ మెయిన్‌రోడ్డులో ఇసుక లారీ వల్ల మ్యాన్‌హోల్ రెండు ఫీట్ల లోపలికి కుంగింది. ఇక్కడ డ్రైనేజీ మరమ్మతు చేస్తున్నట్టు సూచిక బోర్డు పెట్టి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పనులు చేపట్టలేదు. సాయి సూర్య లోటస్‌పాండ్ కాలనీలో 2 నెలల క్రితం డ్రైనేజీ పనులు చేపట్టారు. తరువాత రోడ్డును సరిచేయకుండా వదిలేశారు. ఇటుగుండా వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.


రెండు నెలల క్రితం నాగయోగ కాలనీ రోడ్డులో డ్రైనేజీ పని జరుగుతుందని పెట్టిన సూచిక బోర్డు (అంతర్‌చిత్రంలో)


డ్రైనేజీ వేసిన తరువాత రహదారిని వదిలేసిన దృశ్యం


రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్

జీహెచ్‌ఎంసీ యాప్‌లో ఫిర్యాదు చేశాం

గోపాల్‌నగర్ బస్టాప్ సమీపంలోని మ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేయాలని జీహెచ్‌ఎంసీ యాప్‌లో ఫిర్యాదు చేశా. ఆ ప్రాంతాన్ని పరిశీలించిన సిబ్బంది పనిచేయలేమని వెళ్లిపోయారు. తక్షణం మ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేయాలి.

- తిర్మల్‌రెడ్డి, దర్మారెడ్డి కాలనీవాసి

సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం..

సమస్యలు ఉత్పన్నమైనప్పుడు తక్షణ చర్యలు చేపడతాం. సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం. డ్రైనేజీ పనుల్లో నాణ్యత ఉండేలా చూస్తాం.

-జలమండలి మేనేజర్, సుజయ్


రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న రామకృష్ణ

కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి

నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ

సికింద్రాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ తెలిపారు. నాల్గో వార్డు వెస్ట్‌మారేడుపల్లి కృపా కాంప్లెక్స్ వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ కంటోన్మెంట్‌లోని అన్ని కాలనీలు, బస్తీల్లో మౌలిక సదుపాయాల మెరుగుకు, అభివృద్ధి పనులకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్టు తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చొరవతో ఫైనాన్స్ కమిషన్ నిధులు వచ్చాయని, దాంతో పలు అభివృద్ధి పనులు చేపట్టే వెసులుబాటు కలిగిందని వివరించారు. కంటోన్మెంట్ బీజేపీ కన్వీనర్ విజయానంద్, సీనియర్ నాయకులు టీపీ శంకర్, రాజ్‌మల్లేష్, నాగభూషన్‌రెడ్డి, సచిన్ ఖాంకే పాల్గొన్నారు.


మంద కొమురమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మందకృష్ణ మాతృమూర్తి కొమురమ్మకు నివాళులు

సికింద్రాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాతృమూర్తి మంద కొమురమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా ఆమెకు పలువురు నివాళులర్పించారు. పార్శిగుట్టలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కొమురమ్మ చిత్రపటానికి ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దప్పు మల్లిఖార్జున్, రఘువరన్, బుంగ శ్రీనివాస్‌యాదవ్, వేణుగోపాల్, తుమ్మల శివప్రసాద్, విజయ్, నర్సింగ్‌రావు, దశరథ్, దేవేందర్, పేర్ల బాబు, రాజారపు బాబు తదితరులు పూలమాలలు వేసి నివాళుర్పించారు.


ర్యాలీ నిర్వహించిన గాంధీ వైద్యులు

గాంధీలో నీటికాసుల వ్యాధిపై అవగాహన ర్యాలీ

అడ్డగుట్ట, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ఆవరణలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు గ్లకోమ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు మాట్లాడుతూ నీటి కాసుల వ్యాధిపై ఆస్పత్రికి వచ్చే రోగులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నేత్ర విభాగాధిపతి ప్రొఫెసర్ రవిశేఖర్‌రావు, ఆర్‌ఎంఓ డాక్టర్ సింధుజయకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సింధు, వైద్యులు ప్రణయ, సుజని, జూనియర్ వైద్యులతోపాటు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.


మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులు

మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ప్రెసిడెంట్‌గా గంజి భద్రయ్య

సనత్‌నగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): మార్కండేయ పద్మశాలి సేవా సంఘం సనత్‌నగర్ సంఘం ప్రెసిడెంట్‌గా గంజి భద్రయ్య ఎన్నికయ్యారు. మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో సభ్యులు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీగా రావుల లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీమా నారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా సీతా శ్రీహరి, బిట్ల శేషు, జాయింట్ సెక్రటరీగా ఎం.వేణుగోపాల్ బి.కృష్ణమూర్తి ఎం.అప్పారావు, కోశాధికారిగా గంజి రాజేష్ ఆర్గనైజర్ సెక్రెటరీగా ఈ.చంద్రమౌళి, బి.రమేష్, బాడీ మెంబర్లుగా జి.సురేష్ జగన్మోహన్ పి.సత్యనారాయణ సీ.హెచ్.రాజారాం డి.కుమారస్వామి ఎస్.సంతోష్, శ్రీనివాస్, ఎం.సందీప్ అడ్వైజర్లుగా జి.కేదారి, ఎన్.కనకరాజు, ఆర్.నర్సయ్య, ఎ.చంద్రకుమార్ ఎన్నికయ్యారు.


సుందరీకరణ పనులను ప్రారంభిస్తున్న సోమశంకర్

తిరుమలగిరి చెరువుకు మహర్దశ

తిరుమలగిరి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : కోట్లాది రూపాయలను వెచ్చించి తిరుమలగిరి చెరువును సుందరీకరణ చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశంకర్ అన్నారు. బుధవారం తిరుమలగిరి మాలని కాలనీలోని తిరుమలగిరి చెరువును 3 కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు ప్రారంభం చేశారు. దీంతోపాటు చెరువులో మురికి నీరు చేరకుండా ప్రత్యేకంగా డిజైన్ చేసి డ్రైనేజి పైప్‌లైన్ నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుని చెరువును మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీఈఓ మధుకర్ నాయక్, బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు రామక్రిష్ణ, బీజేపీ వార్డ్ 7 అధ్యక్షుడు ప్రభు ప్రశాంత్, బీజేపీ సీనియర్ నాయకురాలు నాగనేని సరిత, విశ్వనాథం పాల్గొన్నారు.


బీకేగూడ, రవీందర్ నగర్ అంతర్గత రోడ్ల పరిస్థితి

కాలనీలో అంతర్గత రహదార్లు అధ్వానం

● మరమ్మతులు చేపట్టాలని స్థానికుల వినతి

సనత్‌నగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లోని అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. సనత్‌నగర్ డివిజన్‌లోని బీకేగూడ రవీందర్ నగర్ కాలనీలో అంతర్గత రహదారులు పాడయ్యాయి. రోడ్లపై నీరు నిలవడం, గుంతలు పడటంతో ఈ మార్గాల గుండా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోని ప్రధాన రహదారులు చక్కగా ఉన్నాయని, కానీ అంతర్గత చిన్న రోడ్ల గురించి అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని. స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. రోడ్ల పనులు ప్రారంభించకపోతే త్వరలో ఎన్నికల కోడ్ వస్తుందని, దాని కారణంగా రోడ్డు నిర్మాణ పనులు మరింత జాప్యం అవుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

వెంటనే పనులు చేపట్టాలి

కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు టి.విజయ సింగ్

కాలనీలోని అంతర్గత రోడ్లు గుంతలు పడి పాడయిపోయాయి. వీటికి తక్షణమే రహదారి నిర్మాణం పనులు చేపట్టాలి. ఎన్నికల కోడ్ వస్తే పనులు మరింత జాప్యం కావచ్చు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసీ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు భట్టు వెంకటేశ్వర్లు తదితరులు

ఆదివాసీల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయం

● ఆదివాసీ విద్యార్థి సంఘాల నాయకులు

తార్నాక, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల ఆదివాసీ విద్యార్థి సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆదివాసీ విద్యార్థి సంఘాల నాయకులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదవాసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయకుండా తమను మోసం చేసిందని, ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వంద రోజుల్లోనే ఆదివాసీల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కొత్తగా ఏర్పడిన ఆదివాసీ కార్పొరేషన్ ఆదివాసీల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు భట్టు వెంకటేశ్వర్లు, ప్రొ.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు కార్పొరేషన్లు.. ముఖ్యమంత్రికి క్షీరాభిషేకం


రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి, మధుకర్‌యాదవ్

ఖైరతాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): వృత్తి కులాల ప్రాతిపదికన బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఖైరతాబాద్‌లో బీసీలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఖైరతాబాద్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ మధుకర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ గణపతి ప్రాంగణం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి మధుకర్ యాదవ్, కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, బంటి, కిరణ్, కరాటే రమేష్, సత్యనారాయణ, శ్రీనుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్టులో ఇరుక్కుపోయిన మహిళ

● సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఆగిపోయిన లిఫ్టు

● భయాందోళనకు గురైన సందర్శకులు



సికింద్రాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలోని లిఫ్టు మార్గమధ్యలో ఆగిపోవడంతో సందర్శకులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. బుధవారం ఉదయం నలుగురు సందర్శకులు ఓ లిఫ్టులో ఎక్కారు. కొందరు మొదటి అంతస్తులో దిగిపోయారు. రెండో అంతస్తుకు వెళ్లేటప్పుడు లిఫ్టు ఒక్కసారిగా ఆగిపోయింది. దాంతో అందులో ఉన్న వారు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వారు గట్టిగా కేకలు వేయడంతో సిబ్బంది అప్రమత్తమై, టెక్నీషియన్లను రంగంలోకి దించారు. కొద్దిసేపట్లోనే టెక్నీషియన్లు సమస్యను పరిష్కరించి, లిఫ్టు తలుపులు తెరిచారు. దాంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

తెలంగాణపై జీ9 గెలుపు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి) : శామ్యూల్ వసంత్ కుమార్ స్మారక బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ యూత్-ఎ జట్టుపై జీ9 టీమ్ విజయం సాధించింది. సికింద్రాబాద్ వైఎంసీఏలో బాస్కెట్‌బాల్ స్టేడియంలో బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో జీ9 జట్టు 81-64తో తెలంగాణ యూత్-ఎపై గెలిచింది. ఇతర మ్యాచ్‌ల్లో హెచ్‌ఏఎల్ 47-44తో తెలంగాణ యూత్-బిపై, జీ9 58-37తో సెయింట్స్ జట్లపై గెలిచాయి.



మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలి

● మేడ్చల్ మెట్రో రైల్ సాధన సమితి సభ్యులు


కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నెలకు వినతి పత్రం ఇస్తున్న మేడ్చల్ మెట్రో రైల్ సాధన సమితి

బోయిన్‌పల్లి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవలి కాలంలో మేడ్చల్ గణనీయంగా అభివృద్ధి చెందుతోంది. అయినప్పటికీ మెట్రో కనెక్టివిటీ లేకపోవడంతో పరిసర ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపథ్యంలో మేడ్చల్ మెట్రో ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయాలని సాధన సమితి సభ్యులు కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నెలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని సాధన సమితి సభ్యులకు వెన్నెల హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేడ్చల్ మెట్రోరైల్ సాధన సమితి సభ్యుడు వి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్‌కు మెట్రో కనెక్టివిటీ ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని చెప్పారు. ట్రాఫిక్ కష్టాలు తీరతాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు సంపత్‌రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, వి.శ్రీనివాస్‌రెడ్డి, జార్జ్ మోహన్‌రెడ్డి నాగేష్, మర్రి అమరేందర్‌రెడ్డి, బాలాజీ రవి పాల్గొన్నారు.

రూ.86లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తిరుమలగిరి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని 7వ వార్డులో ఉన్న ఆశ ఆఫీసర్స్ కాలనీ సమీపంలో 86లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెన్నెల గద్దర్, మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మర్రి అమరేందర్‌రెడ్డి తదితరులు కలిసి ప్రారంభించారు. వెన్నెల గద్దర్ మాట్లాడుతూ కంటోన్మెంట్‌కు రావలసిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 45 కోట్లు ఇటీవల మంజూరైనాయని, అందులో భాగంగా వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఇటీవల ఉపాధ్యాయ, విద్యా శిక్షణ కేంద్రాన్ని బొల్లారంలో ప్రారంభించారని, అదేవిధంగా బొల్లారంలో ఆస్పత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కంటోన్మెంట్ బోర్డ్ స్టాఫ్‌కు జీతాలు కూడా సకాలంలో వస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ వల్లే బకాయిల మంజూరైనాయని, తద్వారా అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. కంటోన్మెంట్ మాజీ బోర్డ్ ఉపాధ్యక్షుడు జయప్రకాష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గతంలో ఈప్రాంతంలో ఎంపీగా పనిచేయటం వల్ల కంటోన్మెంట్‌పై అవగాహన ఉండి రావాల్సిన బకాయిలు ప్రభుత్వం నుంచి మంజూరు చేస్తూ వివిధ అభివృద్ధి పనులకు సహకరిస్తున్నారని కృతజ్ఞతలు తెలియజేశారు.


ఆర్మీ ట్రైనింగ్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ ముంజీందర్‌సింగ్ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై వివరిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ జెఎస్.సిదానా

సికింద్రాబాద్ ఎంసీఈఎంఈని సందర్శించిన ఆర్మీ ట్రైనింగ్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ ముంజీందర్‌సింగ్

అల్వాల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్, ఆర్మీ ట్రైనింగ్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ ముంజీందర్‌సింగ్ బుధవారం సికింద్రాబాద్‌లోని మిలటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ (ఎంసీఈఎంఈ)ని సందర్శించారు. జనరల్ ఆఫీసర్ సిమ్లాలోని ప్రతిష్ఠాత్మక ఆర్మీ ట్రైనింగ్ కమాండ్‌కు నాయకత్వం వహిస్తున్నారు. దాంతోపాటు ఆయన భారత సైన్యానికి చెందిన శిక్షణా కార్యకలాపాలకు కూడా ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంసీఈఎంఈ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ జెఎస్.సిదానా ముంజీందర్‌సింగ్ స్వాగతం పలికారు. అనంతరం కెడెట్స్ కోసం నిర్వహిస్తున్న అత్యుత్తమ శిక్షణా పద్ధతులతో పాటు వివిధ కార్యక్రమాలను ఆయనకు వివరించారు. అనంతరం జనరల్ ముంజీందర్‌సింగ్ మాట్లాడుతూ ఎంసీఈఎంఈలో నిర్వహిస్తున్న శిక్షణ ఉన్నత ప్రమాణాల పట్ల ప్రగాఢమైన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఫీల్డ్‌లో ఉన్న ఆర్మీకి అపారమైన సహకారం అందిస్తున్న అధ్యాపకులు, సిబ్బందిని ఈసందర్భంగా అభినందించారు. ఫీల్డ్ ఆర్మీతో నిర్వహించే వివిధ రకాల ఆయుధాలు, మిషన్‌లను ఆయన తిలకించారు. ఎంసీఈఎంఈని సందర్శించిన వారిలో ఆర్మీ వైవ్స్ అసోసియేషన్ ప్రాంతీయ అధ్యక్షురాలు బరీందర్ జిత్‌తో పాటు మోహ్నిష్ సిదానా తదితరులు పాల్గొన్నారు.

న్యాప్‌కిన్ వెండింగ్ మిషన్‌లు ప్రారంభం

అల్వాల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య మహిళా ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ బాసటగా నిలిచారు. తాజాగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జోనల్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు ప్రత్యేకంగా పారిశుధ్య సిబ్బంది కోసం వాష్‌రూమ్‌లలో శానిటరీ న్యాప్‌కిన్ వెండింగ్ మిషన్ ప్రారంభించారు. దీనిద్వారా మహిళా ఉద్యోగులందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు వారికి వ్యాధులు సోకకుండా దోహదపడుతుంది.

అన్ని సర్కిల్ కార్యాలయాల్లో..

జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ప్రత్యేక చొరవతో వార్డు కార్యాలయాల్లో న్యాప్‌కిన్ వెండింగ్ మిషన్‌లు ఏర్పాటుకు శ్రీకారం జరుగనుంది. స్వచ్ఛంద సంస్థల సహకారంతో వీటిని ఏర్పాటు చేయనున్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలో ఉన్న వార్డు కార్యాలయాల్లో త్వరలో ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.


మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ సునీతయాదవ్

కార్పొరేటర్ నివాసంలో మహిళా దినోత్సవం

మౌలాలి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాలలో ప్రతిభ చూపుతున్నారని, వారికి కుటుంబసభ్యులు అండగా నిలవాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతయాదవ్ ఆకాంక్షించారు. బుధవారం డివిజన్ సంతోష్‌మాతనగర్‌లోని కార్పొరేటర్ నివాసంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మున్నూరు కాపుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

మౌలాలి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మున్నూరు కాపు మహసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరిగిరి రాజు అన్నారు. బుధవారం గౌతంనగర్ డివిజన్ మధుసూదన్‌నగర్‌లో ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వాలను కోరుతున్నా కాంగ్రెస్ పార్టీ తమ ఆకాంక్షలను నెరవేర్చిందన్నారు. కాపుల సంక్షేమానికి కార్పొరేషన్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఉచిత వినికిడి పరీక్ష శిబిరం


వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

అల్వాల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఆలియావర్ జంగ్ జాతీయ బధిర భాషణ దివ్యాంగుల సంస్థ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో బుధవారం అల్వాల్ యాదమ్మనగర్‌లోని డాఫొడిల్ హైస్కూల్‌లో వైద్యులు శాంతిప్రకాష్, ప్రకాశ్ నేతృత్వంలో 256 మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వినికిడి పరీక్షలు చేశారు.


రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

మల్కాజిగిరి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్‌కే నగర్‌లో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. రూ.28లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఈ దీపక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, మాజీ కౌన్సిలర్ విజయ్‌కుమార్, గణేష్, రంగారావు, మహేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ శిక్షణలో పురస్కారం


పురస్కారం అందుకుంటున్న లయన్ కృష్ణప్రసాద్

ఉప్పల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): చికాగోలో జరిగిన డిస్ట్రిక్ట్ గవర్నర్ 320 లయన్స్ క్లబ్ అంతర్జాతీయ శిక్షణలో ఉప్పల్‌కు చెందిన లయన్ వి.కృష్ణప్రసాద్ పురస్కారం అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా లయన్స్ సేవలు మెరుగుపరుచుతున్నామని తెలిపారు. 2024-2025 ఏడాదికి జరిగిన శిక్షణ విజయవంతంగా ముగిసిందని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 320హెచ్ గవర్నర్ మనోహర్‌రెడ్డికి ఆయన అభినందనలు చెప్పారు.


దేశవ్యాప్త సైక్లింగ్ యాత్రలతో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న మిజోరం ప్రాంతానికి చెందిన వాన్లాల్వామువాలా వార్టే, హబ్సిగూడ జ్ఞానభారతి స్కూల్‌లో పీసీబీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కలిగించారు
- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి